క్లుప్తంగా

వలంటీర్‌ను పరామర్శించిన కృష్ణచైతన్య



కోటేశ్వరరావును పరామర్శిస్తున్న కృష్ణచైతన్య

మేదరమెట్ల: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వలంటీర్‌ను ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య పరామర్శించారు. కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రామ సచివాలయ పరిధిలో వలంటీర్‌గా పనిచేస్తున్న అన్నంగి కోటేశ్వరరావు ఇటీవల ప్రమాదానికి గురై ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం కృష్ణచైతన్య వైద్యశాలకు వెళ్లి వలంటీరు ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. చైతన్య వెంట పార్టీ మండల కన్వీనర్ రావి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

29న నూర్‌బాషా సింహగర్జన సభ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నూర్‌బాషా సంఘ నాయకులు

అద్దంకి రూరల్: గుంటూరులో ఈనెల 29న నిర్వహించనున్న నూర్‌బాషా దూదేకుల సింహగర్జన సభను విజయవంతం చేయాలని నూర్‌బాషా దూదేకుల రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్ సోమవారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల జనాభా ఉన్న నూర్‌బాషాలు ఇప్పటివరకు చట్టసభలో ఎవరు లేరన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు మన ఉనికిని తెలియజేయటానికి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సింహగర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూత్ సెక్రటరీ కొటికలపూడి శ్రీను, పట్టణ అధ్యక్షుడు వేల్పూరి మస్తాన్‌వలి, కోశాధికారి కొటికలపూడి మీరావలి, షేక్ మదీనా, షేక్ మాబు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

- డీపీటీవో విజయకుమార్‌రెడ్డి

చీరాల అర్బన్: చీరాల డిపోకు చెందిన హైర్ బస్సు శనివారం రాత్రి ఒంగోలు నుంచి చీరాలకు వస్తున్న సమయంలో బస్సులో ఓ వ్యక్తి డ్రైవర్ ప్రక్కన బ్యానెట్‌పై కూర్చొని మద్యం తాగే వీడియో వాట్సప్ గ్రూపులలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై సోమవారం రాత్రి జిల్లా ప్రజా రవాణాధికారి వై.విజయకుమార్‌రెడ్డి చీరాల డిపోలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఒంగోలు నుంచి చీరాల వస్తున్న చీరాల డిపో హైర్ బస్సులో త్రోవగుంటలో ఎక్కిన ప్రయాణికుడితో పాటు మరో ఇద్దరు ఎక్కారన్నారు. అతడు మద్యం తాగడంతో డ్రైవర్ వద్దని చెప్పినా వినకపోవడంతో బస్సును నిలిపివేశాడన్నారు. ప్రయాణికులు సర్ది చెప్పడంతో మద్యం తాగిన వ్యక్తిని దింపివేశారన్నారు. ఈ విషయమై బస్సు డ్రైవర్, కండక్టర్‌ల వద్ద నుంచి వివరాలను నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఆర్టీసీ చర్యలు తీసుకుంటుందన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డీఎం జె.శ్యామలాకుమారి ఉన్నారు.

రేషన్ అందించాలని వినతి

చినగంజాం: మండలంలోని మున్నంవారిపాలెం గ్రామ పంచాయతీలో గత మూడు నెలలుగా రేషన్ బియ్యం అందడం లేదని గ్రామ ప్రజలు వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్ జయసింహారెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ పీ పార్వతికి వినతి పత్రం అందజేశారు. మూడు నెలలుగా రేషన్ బియ్యం అందక పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు చర్యలు తీసుకొని బియ్యం అందేలా చూడాలని వారు కోరారు. గత వారం రేషన్ బియ్యం పంపిణీ చేయాలంటూ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించామని దీనిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయమై స్పందించిన తహసీల్దార్ వారం రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



చీరాలలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్



కొమ్మినేనివారిపాలెంలో ల్యాబ్‌ను పరిశీలిస్తున్న కృష్ణచైతన్య



జరుబులవారిపాలెంలో క్యాంప్‌లో వైద్య సిబ్బంది, అధికారులు



ద్రోణాదులలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

- శిబిరంలో ఏడు రకాల వైద్య పరీక్షలు
- పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల టౌన్/వేటపాలెం: పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. సోమవారం చీరాల మండలంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలోని సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందించాలనే దృఢ సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రతి ఇంటిలో అనారోగ్యంతో బాధపడే వారందరిని గుర్తించి వైద్యసేవలు అందించేందుకు బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. విజయనగర్‌కాలనీలో 410 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో మండల పత్యేక అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ఎంపీడీవో కె.నేతాజీ, పార్టీ రూరల్ అధ్యక్షుడు అసాది అంకాలరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి బి.శివపార్వతి, జేసీఎస్ కన్వీనర్ బుర్ల సాంబశివరావు, నాయకులు సుందరరావు, మోషే, బుజ్జి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పందిళ్లపల్లి-2 సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఇన్‌చార్జి వెంకటేష్ ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, తహశీల్దార్ అశోక్‌వర్ధన్, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, పృథ్వీ చంద్రమోహన్, ఆవుల అశోక్, సాదు రాఘవ, గుత్తి మల్లయ్య, ఖాదర్, జమ్మి ప్రసాద్‌రెడ్డి, పిట్టు హనుమంతరెడ్డి, నంగు ప్రభాకర్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం..

మేదరమెట్ల/అద్దంకి/జే.పంగులూరు: పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలోని బొడ్డువానిపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్లు ఎన్‌వీ సుబ్బారావు, రాజేష్, పృథ్వీ పాల్గొని 312 మందికి వైద్య పరీక్షలు, 121 మందికి కంటి సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ సుశీల, సర్పంచ్ నేరెళ్ల సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావిశ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

బల్లికురవ మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో ఆరోగ్య సురక్ష క్యాంపును చైతన్య ప్రారంభించారు. నిష్ణాతులైన కార్పొరేట్ వైద్యశాలలో పని చేస్తున్న వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు చేయిస్తున్నట్లు తెలిపారు. రక్త పరీక్షలకు సైతం పట్టణాలకు వెళ్లకుండా క్యాంపులోనే అన్నిరకాల పరీక్షలు చేస్తున్నట్లు చైతన్య వివరించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, జెడ్పీటీసీ చింతల అంజలీ శ్రీనివాస్, సర్పంచ్ యర్రా శాంతమ్మ, వైద్యాధికారులు రమీజ్ అహమ్మద్, భారతి, పవన్, రాధాకృష్ణ ఎంపీడీవో సీహెచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కృష్ణ చైతన్య కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా పాల్గొన్న వారికి ఆరోగ్య సురక్ష కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతా రామారావు, జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, వలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోటపాడు గ్రామంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జేఏఎస్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శివచెన్నయ్య మాట్లాడుతూ 510 మంది రోగులను పరీక్షించినట్లు తెలిపారు. ఎంపీడీవో రామాంజినేయులు, వైద్యులు రాజశ్వేరి, శ్రీలేఖ, డాక్టర్ వెంకట సత్యరామచంద్ర పాల్గొన్నారు. కార్యక్రమంలో కోటపాడు గ్రామ సర్పంచ్ గోళ్లమూడి నారాయణమ్మ, నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే నాణ్యమైన కార్పొరేట్ వైద్యం..

కారంచేడు/మార్టూరు/యద్దనపూడి/చినగంజాం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వార ప్రజల వద్దకే నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని జరుబులవారిపాలెం సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని పరిశీలించారు. క్యాంపును సర్పంచ్ మాదాసు కుమారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, తహశీల్దారు ఎస్ వెంకటరత్నం, ఎంఈఓ మొలబంటి వెంకటేశ్వర్లు, స్వర్ణ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షాలినీ, డాక్టర్ సురేష్‌బాబు, ప్రత్యేక వైద్యులు డాక్టర్ శాంతివైష్ణవీ, డాక్టర్ శివ, డాక్టర్ సాయికృష్ణ, ఏపీఓ ప్రదీప్‌కుమార్, ఏపీఎం మధుసూదనరావు, ఎంసీఓ వంశీకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, స్టాఫ్‌నర్స్‌లు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇంకొల్లులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మార్టూరు మండలం ద్రోణాదులలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 505 మందికి ఉచిత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశామని ఎంపీపీ భూక్యా శాంతిబాయి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ డాక్టర్ వినీత్, డాక్టర్ యశోవర్ధన్, అశోక్‌రెడ్డి, దివ్యలహరిలు పరీక్షలు చేశారు. సర్పంచ్ వీ భాగ్యారావు, ఈఓఆర్డీ తన్నీరు శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లు సచివాలయ పరిధిలో సోమవారం 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ బండారు అనూష శిబిరాన్ని ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి రమేష్‌బాబు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఈఓపీఆర్డీ శ్రీనివాస్‌లు వైద్యశిబిరాన్ని పర్యవేక్షించారు. వైద్యాధికారులు డాక్టర్ నీహారిక, డాక్టర్ సజన్ విజయన్, డాక్టర్ ఎమీమా, డాక్టర్ శివ శంకరయ్యలు పాల్గొని తమ వైద్యసేవలను అందించారు.

ఏపీలో ఉన్న పథకాలు దేశంలో ఎక్కడా లేవు



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఇన్‌చార్జ్ ఆమంచి

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి

పర్చూరు (చినగంజాం): ఏపీలో ఉన్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. పర్చూరు మండలం ఇనగల్లు గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిసారిగా ఇనగల్లు గ్రామానికి వచ్చిన ఆమంచికి ప్రజలు శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక నాయకులు, వలంటీర్‌లు, గృహసారధులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అంబేడ్కర్ సామాజిక న్యాయం జగన్ వల్లే సాధ్యమైందని ఆయన కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అని అన్నారు. అందుకే వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యశ్రీ, ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్, ఏపీఎం కే లాజర్, మండల కన్వీనర్ కఠారి అప్పారావు, నాయకులు తోకల కృష్ణమోహన్, ముప్పాళ్ల రాఘవయ్య, నరిసెట్టి శ్రీనివాసరావు, ఎం కిరణ్‌కుమార్, కొత్తా పూర్ణయ్య, అడపా సుధాకరరెడ్డి,ఆకుల హేమంత్, గాదె సురేష్, కూరాకుల ఇసాక్, కట్టా రత్నరాజు, దాసి నరసింహారావు, కొట్టే ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



సిమెంటు రోడ్డు ప్రారంభిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి): రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. ఆయన సోమవారం మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో నూతన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్, జగనన్న లేఅవుట్‌లో నూతన గృహ ప్రవేశం, సెంట్రల్ బ్యాంకు నిధులతో నిర్మించిన రోడ్, వెల్లలచెరువు నుంచి వేల్పూరు రోడ్డులో లో లెవెల్ వంతెనను ప్రారంభించారు. ఈసందర్భంగా చైతన్య మాట్లాడుతూ నియోజకవర్గంలో అద్దంకి పట్టణంతోపాటు, మండలాల్లోని గ్రామాల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలను నలుగున్నరేళ్లుగా పెద్దఎత్తున చేసినట్లు చెప్పారు. ఇన్ని చేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డిని, నన్ను ఓటర్లు గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. అద్దంకిలోనూ, రాష్ట్రంలోనూ వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలని కోరారు. మండల కన్వీనర్ చింతా రామారావు, జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సేవకు చిరునామా రోటరీ



రోటరీ జిల్లా గవర్నర్ శంకర్ రెడ్డి

వేటపాలెం: రోటరీ సభ్యులందరూ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని రోటరీ జిల్లా గవర్నర్ భూసిరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెంను సందర్శించి రోటరీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధనం సంపాదించడం ఎంత గొప్పో, దాన్నిసేవా కార్యక్రమాలకు మళ్లించడం అంతే గొప్పన్నారు. చిన్నతనం నుంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నివాలని చెప్పారు. స్థానిక ఎంపీపీ స్కూల్ చదువుతున్న 25 మంది చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థిని పన్నెం కిర్మణయి కి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. తొలుత స్థానిక సారస్వత నికేతన్ గ్రంథాలయాన్ని సందర్శించి లైబ్రరీకి ఇన్వర్టర్ బహూకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గవర్నర్ సతీమణి అన్నపూర్ణ, రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌ఎం సుధీర్, అధ్యక్షుడు బట్టా మోహన్‌రావు, కార్యదర్శి ఏవీ సురేష్‌బాబు, కోశాధికారి టి కోటేశ్వరరావు, కొత్త శ్రీనివాసరావు, కారంచేటి శివరామకృష్ణ, వి వేంకటేశ్వర్లు, ఖదీర్‌బాషా, దివి పవన్, బండారు రాజేష్, జీ బాబూరావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి పాల్గొన్నారు.

శేష వాహనంపై భావన్నారాయణుడు



గరుడ వస్త్రాన్ని ఊరేగింపుగా తీసుకువస్తున్న అర్చకులు, కమిటీ సభ్యులు

చినగంజాం: భూసమేత భావన్నారాయణ స్వామి ఆలయం 16వ వార్షికోత్సవాలు రెండో రోజు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం ఆలయం ప్రాంగణంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ధ్వజస్తంభానికి గరుడ గుడ్డను అధిరోహణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గరుడ వస్త్రాన్ని చినగంజాం పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మాస్టర్ పులి రాంబాబు ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శన నిర్వహించారు. పూజా కార్యక్రమాలను యాజ్ఞిక స్వామి పరాశరం రామాచార్యులు పూజలు, భక్తులకు రిటైర్డ్ తెలుగు పండితుడు జీ పిచ్చయ్య వ్యాఖ్యానం అందించి రంజింపజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మానసిక వికాసం



విద్యార్థులతో పుస్తకాలు చదివిస్తున్న లైబ్రేరియన్

అద్దంకి రూరల్: పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సంతమాగులూరు శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ బాదం విజయభాస్కరరెడ్డి అన్నారు. సోమవారం సంతమాగులూరులోని గ్రంథాలయంలో విద్యార్థులకు చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా లైబ్రేరియన్ విద్యార్థులచే కథలు చదివించారు. కార్యక్రమంలో 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

18 నుంచి ఐక్యత విజయపథం పాదయాత్ర



మాట్లాడుతున్న కిరణ్ కుమార్

అద్దంకి రూరల్: మాజీ ఐఏఎస్ విజయకుమార్ నిర్వహిస్తున్న ఐక్యత విజయపథం పాదయాత్రను విజయవంతం చేయాలని నియోజకవర్గ మాలమహానాడు అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్ సోమవారం కోరారు. ఈనెల 18న పాదయాత్ర తిమ్మాయపాలెం వద్ద బాపట్ల జిల్లాలోకి ప్రవేశిస్తున్నందున నియోజకవర్గంలోని దళిత బహుజనులందరూ పాల్గొన్నాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జి మందా జోసెఫ్, వై నాగయ్య, ఎన్ శ్రీనివాసరావు, ఎన్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

Paper Publication Substitutes Service FORM NO - 14 [See Regulation-33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

R.P.No.34 of 2023 in OA No.1197 of 2018

Union Bank of India, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Pentyala Srinivasa Rao & Another

To
(CDR 2) **Sri Durga Cold Storage Pvt Ltd,** Uppugunduru Village, Nagula Uppada Lakshmi Puram Mandalam, Prakasam District-523186.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA/1197/2018** an amount of **Rs.14,01,413/- (Rupees Fourteen Lakhs One Thousand Four Hundred and Thirteen Only)** along with pendentellite and future interest @10.50% p.a. with half yearly rests w.e.f **08/11/2018** till realization and costs has become due against you (Jointly and severally/Fully /Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **21/11/2023 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to Pay.-
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date 03/10/2023
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

Paper Publication Substitutes Service FORM NO - 14 [See Regulation-33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

R.P.No.120 of 2023 in OA No.1190 of 2018

Union Bank of India, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Bheemavarapu Nageswara Rao & Others

To
(CDR 1) **Sri Bheemavarapu Nageswara Rao, S/o. Pedanakaih,** Mattigunta Village, N G Padu Mandalam, Prakasam District-523183.
(CDR 2) **Sri Durga Cold Storage Pvt Ltd,** Uppugunduru Village, Nagula Uppada Lakshmi Puram, 1st Mandalam, Prakasam District-523186.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam** in OA/1190/2018 an amount of **Rs.14,85,803/- (Rupees Fourteen Lakhs Eighty Five Thousand Eight Hundred and Three Only)** along with pendentellite and future interest @10.50% p.a. compound half yearly rests w.e.f 08/11/2018 till realization and costs has become due against you (Jointly and severally/Fully /Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **21/11/2023 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to Pay.-
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date 03/10/2023
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

చీరాల డివిజన్
90101 55593 (చీరాల)

Office mail : sakshiongads@gmail.com

మమ్మేలు తల్లి..

గాయత్రి దేవి

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు అమ్మవారు భక్తులకు గాయత్రి దేవిగా దర్శనమిచ్చారు. పలు ఆలయాల్లో అమ్మవారిని పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



అద్దంకి: భువనేశ్వరీ దేవిగా అమ్మవారు



చెన్నుపల్లిలో అలంకరణలో అమ్మవారు




ప్రత్యేక అలంకరణలో గన్నవరంలోని అన్నపూర్ణాదేవి



మార్టూరులో గాయత్రిదేవిగా అమ్మవారు



వేటపాలెంలో గాయత్రిదేవిగా కన్యకా పరమేశ్వరీ



కారంచేడు పెదబజారు శివాలయంలో..